VISION BHARATH REPORTER
విభారే
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారే" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి బుధవారం 13-03-2024 సంపుటి : 06 సంచిక : 182 పేజీలు : 8 వెల : రూ 3-00

# ఓఎన్జీసీ పైప్రులతో ఉపాధి పోయిన వారికి సాయం



**23,459 మత్స్యకార కుటుంబాలకు రూ.161.86 కోట్లు**
**మత్స్యకారుల ఖాతాల్లో జమచేసిన సిఎం జగన్**
**గతంతో పోలిస్తే మత్స్యకారులకు ఎన్నో రెట్ల మేలు**



అమరావతి,మార్చి12 : బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లో ఓఎన్జీసీ పైపులైను కారణంగా ఉపాధి కోల్పోయిన 23,459 కుటుంబాలకు ఐదో విడతగా రూ.161.86 కోట్లను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమచేశారు. దాంతో ఇప్పటివరకూ ఐదు విడతల్లో రూ.647.44 కోట్లను సీఎం జగన్ ప్రభుత్వం మత్స్యకారుల ఖాతాల్లో జమ చేసినట్లయ్యింది. మత్స్యకారు లకు పరిహారం జమ చేసే కార్యక్రమంలో సీఎం జగన్ మాట్లాడుతూ.. మత్స్యకారులను ఆదుకునే విషయంలో ఓఎన్జీసీ ప్రోయాక్టివ్‌గా పనిచేస్తోందన్నారు. ఒక్కో మత్స్యకార కుటుంబానికి నెలకు రూ.11,500 చొప్పున అందిస్తున్నాం అన్నారు. మత్స్యకారు కుటుంబాలకు నష్టం జరగకూడదనే ఈ అడుగులు వేస్తున్నాం అన్నారు. ఎమ్మెల్యే సతీష్ క్రమం తప్పకుండా డబ్బు విడుదలకు ఒత్తిడి తీసుకువస్తూనే ఉన్నారుఅధికారులు కూడా చొరవగా ముందుకు అడుగులు వేసి మత్స్యకారులను ఆదుకోవడానికి చర్యలు తీసుకున్నారు. త్స్యకారులకు అందించే ఈ సహాయం ఐదోవిడత సహాయం అన్నారు. దాదాపు రూ.162 కోట్లు అందిస్తున్నాం. బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమచేస్తున్నాం. ఇప్పటివరకూ రూ.644 కోట్లు ఇచ్చాంఉపాధి కోల్పోయిన వీరందరికీ కూడా మంచి చేస్తున్నాం. 2012కు సంబంధించి రూ.8 కోట్లు జీఎస్పీసీ ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ అప్పటి చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. మనం అధికారంలోకి వచ్చిన మొదటి ఆరు నెలల్లో మత్స్యకారులకు మేలు చేస్తూ 78 కోట్లు 16 వేలకుపైగా మత్స్యకార కుటుంబాలకు ఇచ్చాం. మత్స్యకారులకు తోడుగా ఉండే విషయంలో రాష్ట్రప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసాను అధికారంలోకి వచ్చిన నాటినుంచి కల్పిస్తూనే ఉన్నాం. 1.07 లక్షల కుటుంబాలకు ఈ ఐదేళ్లలో మత్స్యకార భరోసాగా అందించిన సహాయం రూ.538 కోట్లు అందించాం. వేట నిషేధ సమయంలో వారికి సహాయాన్ని అందించాం. ఈ ప్రభుత్వం రాకముందు చంద్రబాబు హయాంలో ఐదేళ్లకాలంలో మత్స్యకార సోదరులకు ఇచ్చింది కేవలం రూ.104 కోట్లు మాత్రమేనని అన్నారు. రూ.4వేల నుంచి రూ.10వేలకు పెంచి ఒక్కో కుటుంబానికి అందిస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలోనూ మత్స్యకారులకు ఇంత సహాయం అందించడం లేదు. తంలో డీజిలుపై లీటరు మీద రూ.6లు సబ్సిడీ ఇస్తే, మనం రూ.9లకు పెంచాంగతంలో ఆ సబ్సిడీ ఎప్పుడు ఇస్తారో తెలిసేది కాదు, ఇప్పుడు డీజిలు పోయించుకున్నప్పుడే సబ్సిడీ ఇస్తున్నాం అన్నారు. ఈ విషయంలో గొప్ప విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చాం. దాదాపు 20 వేల బోట్లకు రూ.130 కోట్లుకు పైగా సబ్సిడీ ఇచ్చాం. వేటకు వెళ్తే మత్స్యకారులు మరణిస్తే.. ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచి ఇస్తున్నాం. గతంలో ఎక్స్‌గ్రేషియా ఎప్పుడు వచ్చేదో తెలిసేది కాదని సిఎం జగన్ అన్నారు.అలాగే నిర్ణీత కాలంలో ఈ డబ్బు అందేలా చేస్తున్నాం అన్నారు. 75 కుటుంబాలకు ఇప్పటివరకూ సహాయాన్ని అందించాం. ఈమూడు కార్యక్రమాలే కాకుండా.. డ్రిల్లింగ్ కారణంగా నష్టపోయిన మత్స్యకారులకు ఉపాధి ఇస్తున్నాం అన్నారు. అలాగే ఆక్వా రైతులకు రూపాయిన్నరకే విద్యుత్ సబ్సిడీని అందిస్తున్నాం అన్నారు. దాదాపుగా రూ.3500 కోట్లు సబ్సిడీగా ఇచ్చాం. ఈ ఆరు పథకలు రూ.4913 కోట్లు అందించాం. ఇవికాకుండా నవరత్నాలు ద్వారా అందిస్తున్న సహాయం అదనం అన్నారు. తమ కాళ్లమీద తాము నిలబడాలనే ఉద్దేశంతో ప్రతి యాభై కిలోమీటర్లకు ఒక పోర్టు కాని, ఫిషింగ్ హార్బర్ లేదా, ల్యాండింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం. 10 హార్బర్లు, 6 ల్యాండింగ్ సెంటర్లు, 4 పోర్టులు వాయు వేగంతో నిర్మాణం చేస్తున్నాం. తీరంవెంబడి మౌలిక సదుపాయాలను గణనీయంగా మెరుగుపరిచాం. బ్లూ ఎకనామీని పెంచేలా చర్యలు తీసుకున్నాం అన్నారు. ప్రారంభానికి నిర్ణయించాం. ప్రభుత్వం తీసుకున్న చర్యలు కారణంగా మత్స్యకారులు ఏవిధంగా లబ్ది పొందుతున్నారో తెలియాలనే ఉద్దేశంతో నేనే స్వయంగా ఆ హార్బర్‌ను ప్రారంభిస్తాను అన్నారు. దీంతో ఇవ్వాల్టి కార్యక్రమాన్ని వాయిదా వేశాం. సముద్రాన్ని ఆధారంగా చేసుకొని చేపల వేట సాగించే రాష్ట్ర మత్స్యకారుల స్థితిగతులు పూర్తిగా మారిపోనున్నాయి. చేపల వేటకు పొరుగు రాష్ట్రాలకు వెళ్లే అవసరం లేకుండా స్థానికంగానే వేట కొనసాగించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.3,793 కోట్లతో నిర్మిస్తున్న పది ఫిషింగ్ హార్బర్లు, ఆరు ఫిష్ ల్యాండ్‌సెంటర్లలో మొదటిది అందుబాటులోకి వచ్చింది. నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వలదిన్నె వద్ద రూ.289 కోట్లతో నిర్మించిన ఫిషింగ్ హార్బర్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ త్వరలోనే ప్రారంభించ నున్నారు.

## డిఎస్సీ-2024 షెడ్యూల్‌లో మార్పులు

**మార్చి 25 వ తేదీ నుంచి హాల్ టిక్కెట్లు**
**మార్చి 30 నుంచి ఏప్రిల్ 30 వరకు పరీక్షలు**
**14 రోజుల పాటు రెండు సెషన్స్ లలో నిర్వహణ**
**విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడి**



విజయవాడ: రాష్ట్రంలో 6100 ఉపాధ్యాయుల నియామకం కోసం ప్రకటించిన డిఎస్సీ-2024 పరీక్షల షెడ్యూల్ లో మార్పులు చేసినట్లు విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. డిఎస్సీ-2024 పరీక్ష కోసం ఫిబ్రవరి 25 వ తేదీ వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించిన సంగతి తెలిసిందే. ముందు ప్రకటించిన ప్రకారం ఈ నెల 15 వ తేదీ నుంచి డిఎస్సీ పరీక్షలు ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ, పలు కారణాల వల్ల ఈ పరీక్షలను మార్చి 30 వ తేదీ నుంచి ఏప్రిల్ 30 వరకు నిర్వహిస్తున్నామని మంగళవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మొత్తం 14 రోజుల పాటు రెండు సెషన్లలో పరీక్షలను నిర్వహించేలా టైం టేబుల్ ను రూపొందించామన్నారు. డిఎస్సీ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న వారు షెడ్యూల్ మార్పును గమనించాలని ఆయన సూచించారు. సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు(ఎస్జీటీ) అర్హతలను మార్చడం, టెట్ పరీక్షకు డిఎస్సీ పరీక్షకు మధ్యన తగిన సమయం ఇవ్వడం తదితర కారణాల వల్ల షెడ్యూల్ లో మార్పులు అనివార్యమయ్యాయని మంత్రి వివరించారు. సెంటర్లను ఎంపిక చేసుకోడానికి మార్చి20నుంచి వెబ్ ఆప్షన్ల ద్వారా అభ్యర్థులకు అవకాశం కల్పిస్తున్నామని, హాల్ టిక్కెట్లను మార్చి 25 వ తేదీ నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. నూతన షెడ్యూల్ ద్వారా లభించిన అవకాశాన్ని అభ్యర్థులందరూ సద్వినియోగం చేసుకుని పరీక్షలకు సిద్ధం కావాలని మంత్రి బొత్స సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

## ఒకే వేదికపై మోడీ చంద్రబాబు, పవన్

గుంటూరు, మార్చి 12,ఏపీ రాజకీయాల్లో 2014 సీన్ రిపీట్ కాబోతుంది. మళ్లీ ఒకే వేదికపై ప్రధాని మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కనిపించనున్నారు. ఈ నెల 17న ప్రధాని నరేంద్ర మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ చిలకలూరిపేటలో పాల్గొన్నారు. బీజేపీ, జనసేన, టీడీపీ పొత్తులో భాగంగా చిలకలూరిపేటలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. చిలకలూరిపేటలోని బొప్పుడి ఆంజనేయస్వామి గుడి పక్కన సుమారు 150 ఎకరాల్లో ఈ సభ నిర్వహించనున్నారు. ఇప్పటికే ఈ స్థలాన్ని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పరిశీలించారు.టీడీపీ, జనసేన ఎన్డీఏలో చేరడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమం ఎక్స్ లో ట్వీట్ చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఎన్డీఏ అందరినీ కలుపుకుని, రాజకీయాలకు బలమైన వేదికగా మారుతోందన్నారు. మోదీ నాయకత్వంపై నమ్మకంతో ఇవాళ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు ఎన్డీఏలో చేరాయని అమిత్ షా తెలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ను



ఎన్డీఏలోకి స్వాగతిస్తున్నామన్నారు. వీరితో భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను వేగవంతం చేస్తుందన్నారు.ఏపీలో బీజేపీ, జనసేన, టీడీపీ పొత్తుపై జనసేనాని పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. రాష్ట్ర విభజనతో దశాబ్ద కాలంగా రాజకీయ సంక్షోభం, అర్ధ దశాబ్దం వైసీపీ ప్రభుత్వ విధానాలతో అవినీతి, ఇసుక, విలువైన ఖనిజాల వంటి సహజ వనరుల దోపిడీ మద్యం మాఫియా, దేవాలయాలను అపవిత్రం చేయడం, టీటీడీని ఏటీఎంగా మార్చడం, బెదిరింపులు, సామాజిక, ఆర్థిక రాజకీయ గందరగోళం, ప్రతిపక్ష నాయకులు వారి పార్టీ కేడర్‌పై భౌతిక దాడులు, న్యాయవ్యవస్థను దుర్వినియోగం చేయడం, వ్యాపారులు , పారిశ్రామికవేత్తలను బెదిరించడం, ఎర్రచందనం స్మగ్లింగ్, 30 వేల మందికి పైగా మహిళలు అదృశ్యం, దళితులపై దౌర్జన్యాలు జరుగుతున్నాయని పవన్ కల్యాణ్ ఆరోపించారు. పొత్తుతో వైసీపీ ఓటమి లాంఛనమైందన్నారు. ప్రధాని మోదీ డైనమిక్, డేరింగ్ విజనరీ నాయకత్వంతో వైసీపీ అరాచకాలు ముగుస్తున్నాయన్నారు. బీజేపీ-టీడీపీ-జేఎస్పీ పొత్తుపై టీడీపీ అధినేత చంద్రబాబు ట్వీట్ చేశారు. ఎన్డీఏ కూటమిలో టీడీపీని భాగస్వామ్యం చేసినందుకు ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ధన్యవాదాలు అని తెలిపారు. ప్రధాని మోదీ మార్గదర్శకత్వంలో పని చేయడానికి, ఏపీ ప్రజల కష్టాలు, బాధలను అంతం చేయడానికి వేచుంతా ఎదురుచూస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, తెలుగు ప్రజల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందన్నారు. బీజేపీ, టీడీపీ, జనసేన

## 'ఎన్నికల్లో గెలవడం మా లక్ష్యం కాదు': ప్రధాని మోదీ

ఎన్నికల్లో గెలవడం కంటే దేశ నిర్మాణమే ప్రధాన లక్ష్యం. ఆ దిశగానే మా ప్రభుత్వం అభివృద్ధి పనులను చేపడుతోంది. కొంతమంది అనుకుంటున్నట్లు.. ఎన్నికల్లో గెలవడానికి ఇదంతా చేస్తున్నామనేది వాస్తవం కాదని గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన బహిరంగ కార్యక్రమంలో 'నరేంద్ర మోదీ' స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సుమారు



రూ.85,000 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు.సభను ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడుతూ.. కొందరు ఎన్నికల్లో గెలవడానికి మాత్రమే అభివృద్ధి కార్యక్రమాలు చేస్తారు. మేము మాత్రం దేశాన్ని నిర్మించే లక్ష్యంలో భాగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. గత తరాలు అనుభవించిన బాధలు నేటి యువతకు కలగకుండా చూడటానికి మేము కట్టుబడి ఉన్నామని, ఇది మోదీ హామీ అని ప్రధాని అన్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రైల్వే రంగం తీవ్రంగా నష్టపోయింది. ఎందుకంటే ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు అభివృద్ధి కంటే రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఇది జరిగిందని మోదీ ప్రస్తావిం చారు. నేను నా జీవితాన్ని రైల్వే ట్రాక్‌లపై ప్రారంభించాను, కాబట్టి మన రైల్వేలు ఇంతకు ముందు ఎంత అధ్వాన్నంగా ఉండేవో నాకు తెలుసని ఆయన అన్నారు.రైల్వేల అభివృద్ధికి ప్రభుత్వ నిధులను వినియోగించాలనే లక్ష్యంతో కేంద్ర బడ్జెట్‌లో రైల్వే బడ్జెట్‌ను విలీనం చేయాలని నిర్ణయించినట్లు మోదీ వివరించారు. నేను స్పెషల్ రైల్వే బడ్జెట్‌ను నిలిపివేసాను, దానిని కేంద్ర బడ్జెట్‌లో చేర్చాను, తద్వారా రైల్వే అభివృద్ధికి ప్రభుత్వ డబ్బును ఉపయోగించవచ్చని ఆయన చెప్పారు. రేల్వే అభివృద్ధి చెందుతోంది అని చెప్పడంలో భాగంగానే నేడు అహ్మదాబాద్ నుంచి 10 హైస్పీడ్ వందే భారత్ ట్రైన్లను ప్రారంభించారు.

# రాజోలులో సర్వే చేసి టిక్కెట్ ఇవ్వాలి

**ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు**

అంబేద్కర్ కోనసీమ,మార్చి12 : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ నేతలు ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి జంపింగ్‌లు జరుగుతూనే ఉన్నాయి. ఇలాగే టీడీపీ నుంచి గొల్లపల్లి సూర్యారావు వైసీపీకి వచ్చారు. ఆయన రాకతో రాజోలు నియోజకవర్గ వైసీపీలో అసంతృప్తి సెగలు రాజుకున్నాయి. టీడీపీ నుంచి వైసీపీలోకి వచ్చిన గొల్లపల్లి సూర్యారావును సిట్టింగ్ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అనుచరులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ క్రమంలో రాపాక అనుచరులు వైసీపీకి గుడ్‌బై చెప్పేస్తున్నారు. మరోవైపు.. రాజోలు నియోజకవర్గం టికెట్‌పై ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజోలు నియోజకవర్గంలో వైసీపీ వరుసగా రెండుసార్లు ఓడిపోయిందని.. ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో మూడోసారి వైసీపీ గెలిచే పరిస్థితి లేదన్నారు. రాజోలు సీటుపై సీఎం జగన్ పునరాలోచించాలని సూచించారు. మళ్ళీ సర్వే నిర్వహించి గెలిచే వారికి టిక్కెట్ కేటాయించాలన్నారు.

## గీతాంజలి మృతికి టీడీపీ, జనసేన ట్రోల్సే కారణం

**మండిపడ్డ హోంమంత్రి తానేటి వనిత**
**చర్యలు తప్పవని హెచ్చరిక**



అమరావతి,మార్చి12 : గీతాంజలి మృతికి టీడీపీ, జనసేన కార్యకర్తల ట్రోల్సే కారణమని హోంమంత్రి తానేటి వనిత అన్నారు. ఇప్పటికే ప్రాథమిక సమాచారాన్ని సేకరిచామని తెలిపారు. కొంతమంది వ్యక్తుల సోషల్ మీడియా అకౌంట్స్‌పై నిఘా పెట్టామని చెప్పారు. గీతాంజలి ఎలాంటి రాజకీయాలు మాట్లాడలేదని..సీఎం జగన్ వల్ల తన కుటుంబానికి జరిగిన మేలు గురించే మాట్లాడిందని తెలిపారు. అలాంటి సాధారణ గృహిణి మీద కూడా ట్రోల్స్ వేసి ఆత్మహత్య చేసుకునేలా చేశారని విమర్శించారు. గీతాంజలి మృతికి కారణమైన ఎవరినీ వదిలేది లేదని అన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే కేసు నమోదు చేశామని, దోషుల సంగతి తేల్చుతామని చెప్పారు. మరో మహిళపై ఇలాంటివి జరగకుండా చర్యలు చేపడతామని తెలిపారు. గీతాంజలి కుటుంబానికి రూ.20 లక్షలు పరిహారం ప్రకటించినట్లు పేర్కొన్నారు. టీడీపీ, జనసేన శ్రేణులు గీతాంజలిపై దారుణంగా మాట్లాడారని మంత్రి రోజా పేర్కొన్నారు. గీతాంజలిపై అమానుషంగా మాట్లాడిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఐటీడీపీ, జనసేన హద్దుల్లో ఉంటే బాగుంటుందని హితవు పలికారు. మహిళలు ఘాటుగా స్పందించి పచ్చపార్టీలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. గీతాంజలి మరణం చాలా బాధాకరమని బొత్స ఝాన్సీ ఆవేదన వ్యక్తం చేశారు. గీతాంజలిని ప్రతిపక్షాలు వేధించడం దుర్మార్గ చర్య అని మండిపడ్డారు. ఆమె మరణానికి టీడీపీ, జనసేన వేధింపులే కారణమని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీల తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. గీతాంజలి మృతికి కారణమైన వారికి కఠిన శిక్ష పడాలని కోరారు. గీతాంజలి మృతి చాలా దురదృష్టకరమని మహిళా కమిషన్ మాజీ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ అన్నారు.

# సంపాదకీయం

బుధవారం 13-03-2024

## ఇటు కూడికలు... అటు తీసివేతలు

సార్వత్రిక ఎన్నికల్లో కత్తులు దూస్తున్న ఎన్డీఏ, ఇండి–కూటముల్లో పరస్పర భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. ఎన్డీఏలో చేరికల పర్వం కొనసాగుతుంటే, ఇండి కూటమి నుంచి ఒక్కొక్కరుగా జారుకుంటున్నారు. బిహార్ సీఎం నితీశ్ కుమార్ విపక్ష కూటమి వీడి ఎన్డీఏలో చేరడం ఆ కూటమికి శరాఘాతంగా మారింది. తాజాగా పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ పార్టీకి సీట్లు ఇచ్చే ప్రసక్తే లేదంటూ మమత బెనర్జీ బాంబు పేల్చారు. ఆమ్ ఆద్మీ పార్టీతో ఢిల్లీ సహా ఇతర రాష్ట్రాల్లో పొత్తు కుదిరినా.. పంజాబ్‌లో మాత్రం సాధ్యం కాలేదు. కమ్యూనిస్టులతో కేరళలో వైరం, బయట స్నేహం అన్నట్టుగా కాంగ్రెస్ కలహాల కాపురం సాగిస్తోంది. మొత్తంగా విపక్ష కూటమిలో అనేక లోపాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి ఎజెండా, ప్రధాని అభ్యర్థిని ప్రకటించకపోవడం ప్రతికూలాంశాలు కాగా.. అనైక్యత, పరస్పర అపనమ్మకం కూడా ఆ కూటమిలో చాలా ఎక్కువగా కనిపిస్తోంది. మోదీని గద్దె దించడమే తమ లక్ష్యం అన్నట్టుగా వ్యవహరిస్తోంది తప్ప.. తాము గద్దెనెక్కితే ఏం చేస్తామన్నది ప్రజలకు చెప్పలేకపోతోంది. గత పదేళ్లలో ఎన్డీఏ పాలనలో దేశంలో మౌలిక వసతులతో పాటు వివిధ రంగాల్లో జరిగిన అభివృద్ధి, మెరుగుపడ్డ ఆర్థిక వ్యవస్థ, ప్రపంచ దేశాల్లో పెరిగిన ప్రతిష్ట, పరపతి, చివరి వరుసలో ఉన్న లబ్దిదారుడి వరకు చేరుతున్న సంక్షేమం, ఉచిత రేషన్ సహా అనేకాంశాలు ఆ కూటమికి బలాలుగా మారాయి. ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య రామ మందిర నిర్మాణం వంటి చర్యలతో ఇచ్చిన హామీలను ఎలాగైనా సరే అమలు చేస్తుందన్న నమ్మకాన్ని పెంచాయి. దేశం కోసం కఠిన నిర్ణయాలు తీసుకోగలదు అన్న విశ్వాసాన్ని కల్గించాయి. దీంతో మళ్లీ ఈసారి గెలిచేది బీజేపీయేనన్న భావన దేశవ్యాప్తంగా అనేక రాజకీయ పార్టీల్లో పెరిగింది. అందుకే అన్ని పార్టీల చూపు ఆ వైపే ఉంది.ఐదేళ్ల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ దేశవ్యాప్తంగా సొంతంగానే 303 సీట్లు సాధించింది. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలతో కూడిన భారతదేశ దక్షిణ ప్రాంతంలో మొత్తం 129 సీట్లు ఉన్నాయి. వీటిలో కర్ణాటక, తెలంగాణలో మినహా మరెక్కడా బీజేపీ గత ఎన్నికల్లో ఒక్క సీటు కూడా సాధించలేకపోయింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో అసలు ఖాతాయే తెరవలేదు. ఈ రాష్ట్రాల్లో బీజేపీ సంస్థాగతంగా బలంగా లేకపోవడంతో ఘోర పరాజయం చవిచూడాల్సి వచ్చింది. ఈ ఐదేళ్లలో తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో పార్టీ పరిస్థితి కాస్త మెరుగుపడినప్పటికీ.. ఒంటరిగా పోటీ చేసి గెలుపొందే బలం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ పరిస్థితిలో మార్పు లేదు. బిహార్, ఒడిశా వంటి రాష్ట్రాల్లో బీజేపీ బలంగానే ఉన్నప్పటికీ.. వీలైనన్ని ఎక్కువ సీట్లు గెలుపొందాలంటే సొంత బలం మాత్రమే సరిపోదని కాషాయదళం భావిస్తోంది. ఈ పరిస్థితుల్లో ఆయా రాష్ట్రాల్లో బలంగా ఉన్న పార్టీలతో పొత్తుల ద్వారా ప్రయోజనం పొందవచ్చని, సొంతంగా కొన్ని సీట్లతో పాటు మిత్రపక్షానికి వచ్చే సీట్లు ఎన్డీఏ కూటమికి అదనపు బలాన్ని ఇస్తాయని కమలనాథులు అంచనా వేస్తున్నారు. అంతేకాదు.. తమ పాతమిత్రులను ప్రత్యర్థి వర్గంలో ఉంచడం వల్ల నష్టమే తప్ప లాభం లేదని కూడా భావిస్తున్నారు. ఉత్తర్ ప్రదేశ్‌లో అప్నాదళ్, రాష్ట్రీయ లోక్‌దళ్ వంటి పార్టీలకు కొన్ని సామాజికవర్గాల్లో మద్దతు ఉంది. అయితే కేవలం వారి మద్దతుతోనే ఎన్నికల్లో గెలుపొందడం సాధ్యం కాదు. అందుకే ఆ పార్టీ బీజేపీతో కలిసి నడిస్తే.. ఒకట్రెండు సీట్లు, వాటిని గెలిపించుకుంటే కేంద్ర మంత్రివర్గంలో చోటు లభిస్తోంది. ఈ చిన్న పార్టీని కలుపుకోవడం వల్ల కనీసం 2–3 శాతం ఓట్లు బీజేపీకి కూడా అదనంగా వచ్చి చేరుతున్నాయి. స్వల్ప తేడాతో విజయం తారుమారయ్యే పరిస్థితుల్లో ఒక్క ఓటు కూడా కీలకమే. 2019 సార్వత్రిక ఎన్నికల్లో యూపీలో బీజేపీ స్కోర్ తగ్గడం ఆర్ఎల్డీ పాత్ర ఉంది. రాష్ట్రం మొత్తం జనాభాలో జాట్ల సంఖ్య కేవలం 3 శాతమే అయినప్పటికీ.. పశ్చిమ యూపీలోని 6 జిల్లాల్లో వారి జనాభా 10 శాతం వరకు ఉంది. జాట్ల ప్రాబల్యం ఎక్కువగా ఉన్న పశ్చిమ యూపీలోనే బీజేపీ సీట్లు కోల్పోయింది. అందుకే చిన్న పార్టీలనైనా సరే బీజేపీ కలుపుకుంటూ ముందుకు సాగుతోంది. మిషన్ 400 ప్లస్ సాధనలో ఈ పార్టీలతో దోస్తీ అవసరమేనని కమలనాథులు భావించారు.సాధారణం గా ఏ రాజకీయ పార్టీ అయినా ఇతరులతో కలిసి అధికారంలో భాగం పంచుకోవడం కంటే సొంతంగా బలపడి గెలుపొందాలని చూస్తుంది. ఇందుకు భారతీయ జనతా పార్టీ కూడా మినహాయింపు కాదు. ఈ దిశగా ఆ పార్టీ చేసిన ప్రయత్నాలు కొన్ని చోట్ల ఫలించినా.. మరికొన్ని చోట్ల ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. మహారాష్ట్రలో చిరకాల మిత్రపక్షం శివసేనతో కలిసి సాగించిన ప్రయాణంలో ఆ రాష్ట్రంలో ఒకప్పుడు శివసేన పెద్దన్న పాత్ర పోషిస్తే.. ఆ పార్టీ సర్దుబాటు చేసిన సీట్లలో బీజేపీ పోటీ చేసేది. కాలక్రమంలో బీజేపీ సొంతంగా బలపడేకొద్దీ శివసేనతో విబేధాలు పెరిగాయి. అసెంబ్లీ ఎన్నికల్లో చెరిసగం సీట్లలో పోటీ చేసినప్పుడు బీజేపీ ఎక్కువ సీట్లలో గెలుపొంది, శివసేన తక్కువ సీట్లకు పరిమితం కావడంతో ఈ అంతరం మరింత పెరిగింది. చివరకు పొత్తు ధర్మాన్ని కాదని శివసేన ప్రతిపక్షాలతో చేతులు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, ఆ శివసేన చీల్చి బీజేపీ మళ్లీ ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకోవడం అందరికీ తెలిసిన విషయాలే. ఈ ఘటనల తర్వాత బీజేపీ ఆ రాష్ట్రంలో పెద్దన్న పాత్రకు ఎదిగింది. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో మూడింట రెండొంతుల సీట్లు బీజేపీ పోటీ చేస్తుండగా.. మిగతా స్థానాల్లో శివసేన, ఎన్సీపీ చీలిక వర్గాలు పోటీ చేసేలా సర్దుబాటు ఒప్పందం కుదిరింది. ఈ తరహా పరిస్థితులు మరికొన్ని రాష్ట్రాల్లోనూ చోటుచేసుకున్నాయి.

## 23 ఏళ్ల చరిత్రలో ఆ ఫైటర్ జెట్ కూలడం ఇదే తొలిసారి..



దేశీయంగా తయారు చేసిన సింగిల్ సీటర్ ఫైటర్ జట్ తేజస్ ఇవాళ రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో ఓ హాస్టల్ కాంప్లెక్స్ సమీపంలో కూలిపోయింది. ఆ వెంటనే మంటలు చెలరేడంతో జట్ పూర్తిగా కాలి బూడిదైంది. జెట్ కూలకముందే పారాచూట్‌తో దూకడంతో పైలట్ సురక్షితంగా బయటపడ్డాడు. అయితే తేజస్ సింగిల్ సీటర్ ఫైటర్ జట్ 23 ఏళ్ల చరిత్రలో అది కూలిపోవడం ఇదే తొలిసారి. ఈ 23 ఏళ్లలో ఒక్కసారి కూడా ఈ ఫైటర్ జట్ కూలిన దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో తేజస్ సింగిల్ సీట్ ఫైటర్ జట్ గురించి వివరంగా తెలుసుకుందాంసింగిల్ సీటర్ ఫైటర్ జట్ తేజస్‌ను ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో వినియోగిస్తున్నారు. దీంతోపాటు ట్విన్ సీట్ ట్రెయినర్ వేరియంట్‌ను కూడా ఎయిర్‌ఫోర్స్‌లో ఉపయోగిస్తున్నారు. ఎయిర్‌ఫోర్స్‌తోపాటు ఇండియన్ నేవీలో కూడా ట్విన్ సీటర్ వేరియంట్ వినియోగంలో ఉంది. ఈ లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ తేజస్.. 4.5 జనరేషన్ మల్టీ రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్. అఫెన్సివ్ ఎయిర్ సపోర్టు తీసుకునేలా, గ్రౌండ్ ఆపరేషన్స్‌లో క్లోజ్ కంబాట్ సపోర్టును సమకూర్చేలా ఈ ఎయిర్‌క్రాఫ్ట్‌ను డిజైన్ చేశారు.ఈ తేజస్ ఫైటర్ జట్ అత్యంత చిన్న ఎయిర్‌క్రాఫ్ట్. విస్తృతంగా వినియోగించేందుకు వీలుపడేలా దీన్ని రూపొందించారు. ప్రస్తుతం భారత వాయుసేనలో 40 తేజస్ ఓఐ–1 ఎయిర్‌క్రాఫ్ట్‌లు అందుబాటులో ఉన్నాయి. మరో 83 తేజస్ ఓఐ–1 ఎయిర్‌క్రాఫ్ట్‌ల కొనుగోలు కోసం ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఆర్డర్ కూడా చేసింది. అందు కోసం రూ.36,468 కోట్ల డీల్ కూడా కుదుర్చుకుంది.2025 కల్లా పాత కాలపు మిగ్–21 ఎయిర్‌క్రాఫ్ట్‌లను పూర్తిగా తీసేసి వాటి స్థానాన్ని లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు అయిన తేజస్ మార్క్–1తో భర్తీ చేయాలని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ నిర్ణయించింది. 1963 నుంచి ఐఏఎఫ్‌లో సేవలు అందిస్తున్న మిగ్–21ల స్థానంలో తేలికపాటి యుద్ధ విమానాలను తీసుకొచ్చే కార్యక్రమం 1980లలోనే మొదలైంది. 2001 జనవరి 4న తొలి తేజస్ ఫైటర్ జట్ గాల్లోకి ఎగిరింది. ఆ రోజు భారత వైమానిక దళం చరిత్రలో ఓ మైలురాయిగా నిలిచిపోయింది.

## సీఏఏ అమలుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్

వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలుకు మోదీ ప్రభుత్వం సోమవారం నోటిఫికేషన్ జారీచేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్రం సీఏఏ నోటిఫికేషన్ జారీ చేయడంపై విపక్షాలు భగ్గుమంటున్నాయి. ప్రతిపక్ష కాంగ్రెస్ సహా తృణమూల్, సీపీఐ, ఆప్, సమాజ్‌వాదీ, డీఎంకే తదితర పార్టీలు ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఈ చట్టం అమలుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ వివాదాస్పద చట్టాన్ని అమలు చేయకుండా స్టే విధించాలని కోరుతూ ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. సీఏఏ వల్ల నిర్దిష్ట మతాలకు మాత్రమే పౌరసత్వం దక్కుతుందని, ఈ చట్టం ప్రాథమికంగా రాజ్యాంగ విరుద్ధమని పిటిషన్‌లో



పేర్కొంది.లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొన్నది. నాలుగేండ్ల కిందట ఆమోదం పొందిన వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం–2019 (సీఏఏ)ను తాజాగా అమల్లోకి తీసుకొచ్చింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హులైన వారు భారత పౌరసత్వం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, దీని కోసం వెబ్ పోర్టల్‌ను కూడా సిద్ధం చేసినట్టు హోంమంత్రిత్వ శాఖకు చెందిన ప్రతినిధి ఒకరు తెలిపారు. విపక్షాల తీవ్ర నిరసనల మధ్య 2019 డిసెంబర్ 11న సీఏఏ బిల్లు–2019 పార్లమెంటు ఆమోదం పొందిన విషయం తెలిసిందే.

## గడువు పొడిగింపు.. మరో 3 నెలలు
## ఉచితంగా ఆధార్ అప్‌డేట్ చేసుకోవచ్చు




దిల్లీ: కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఆన్‌లైన్‌లో ఉచితంగా ఆధార్ వివరాలు అప్‌డేట్ చేసుకునేందుకు కల్పించిన గడువును మరోసారి పొడిగించింది. ప్రస్తుత గడువు మార్చి 14తో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆధార్ ఉచిత అప్‌డేట్‌కు మరో మూడు నెలలు గడువు ఇస్తున్నట్టు వెల్లడించింది. ఈ మేరకు ఉడాయ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. దీంతో జూన్ 14 వరకు ఉచితంగా ఆధార్‌లో మార్పులు చేసుకోవచ్చు. ఇప్పటికే రెండుసార్లు గడువును పెంచిన విషయం తెలిసిందే.తొలుత 2023 మార్చి15గా ఉన్న గడువును డిసెంబర్ 14 వరకు పొడిగించింది. తర్వాత 2024 మార్చి 14 వరకు అప్‌డేట్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. తాజాగా మరోసారి గడువు తేదీని పొడిగించింది. ఆధార్ అప్‌డేట్ కోసం ప్రజల నుంచి విశేష స్పందన వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉడాయ్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయిన వారు తమ డెమోగ్రఫిక్ వివరాలు అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ఉడాయ్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయ్యి లేటెస్ట్ గుర్తింపు కార్డు, అడ్రస్ వివరాలను సబ్మిట్ చేయాలి. రేషన్ కార్డు, ఓటర్ ఐడీ, కిసాన్ ఫొటో పాస్‌బుక్, పాస్‌పోర్ట్ వంటివి గుర్తింపు, చిరునామా రెండింటికీ ధ్రువీకరణ పత్రాలుగా వినియోగించుకోవచ్చు. టీసీ, మార్క్‌షీట్, పాన్, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి గుర్తింపు ధ్రువీకరణ పత్రంగా ఉపయోగపడతాయని తెలిపింది. విద్యుత్, నీటి, గ్యాస్, టెలిఫోన్ బిల్లులను (మూడు నెలలకు మించని) చిరునామా ధ్రువీకరణ పత్రంగా వినియోగించ్చుకోవచ్చని ఉడాయ్ పేర్కొంది. ఉచిత సేవలు 'మై ఆధార్' పోర్టల్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపింది.ఆధార్ ప్రారంభించిన తొలినాళ్లలో తీసుకున్న వారి కార్డుల వినియోగంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రధానంగా ఫొటోలు, చిరునామాల మార్పు, తప్పొప్పులతో తిరస్కరణకు గురవుతున్నాయి. దీంతో, వారు అనేక ఇక్కట్లకు గురికావాల్సి వస్తున్నది. దీనిపై విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థకు కూడా పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఆధార్ కార్డుల సవరణతోపాటు అప్‌డేట్ చేసుకునే అవకాశం కల్పించింది. 2014 కంటే ముందు ఆధార్ పొందిన వారు తమ వివరాలను అప్డేట్ చేసుకోవాలని సూచిస్తూ, ఉత్తర్వులు విడుదల చేసింది. కార్డు నవీకరణ చేసుకునేందుకు జూన్14 వరకు గడువు కూడా విధించింది. చిన్నారులకు కార్డు తీసుకుని ఐదేండ్లు దాటితే వేలిముద్రలు, ఫొటోలను కూడా అప్డేట్ చేసుకునే అవకాశం కల్పించింది. పదేళ్ల కింద ఆధార్ కార్డు పొందిన వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విశిష్ట గుర్తింపు ఉపాధి కార సంస్థ(యూఐడీఏఐ) సూచిస్తున్నది .ప్రధానంగా 2010 –18 వరకు ఆధార్ నమోదు చేసుకున్న కార్డుదారులు అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. వివాహానికి ముందు తండ్రి పేరిట ఉన్న మహిళల కార్డులు వివాహానంతరం భర్త పేరు మార్చుకునేందుకు గతంలో వీలు లేకుండే, దీనికి ఆయా స్థానాల్లో కేరాఫ్‌గా మాత్రమే కొనసాగిస్తున్నారు. అయితే, ప్రస్తుతం వాటిని కూడా మార్చుకునేందుకు అవకాశం కల్పించారు. డబ్బు ఏళ్లు దాటిన వారికి నవీకరణలో మినహాయింపునిచ్చారు. పదో తరగతి, పాన్, ఓటర్ కార్డు, పాస్ పోర్టుల్లో ఏదో ఒకటి జతపర్చాల్సి ఉంటుంది. అందులో చిన్నారులకు వారి తల్లిదండ్రుల చేతి ముద్రలతో ఆధార్ కార్డు జారీ చేశారు. ఎలాంటి రుసుం చెల్లించకుండా ఆన్‌లైన్‌లో స్వతహాగా కూడా అప్డేట్ చేసుకునే అవకాశాన్ని యూఐడీఏఐ కల్పించిం పోర్టల్ ఓపెన్ చేసి ఫోన్ నంబర్ నమోదు చేశాక వచ్చే ఓటీపీతో లాగిన్ అవ్వాలి. ఆధార్ అప్డేట్ చేసుకోవడానికి సంబంధిత ధ్రువీకరణ పత్రాలను నిక్షిప్తం చేసేందుకు డాక్యుమెంట్ అప్డేట్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి.

## జైసల్మేర్‌లో కుప్పకూలిన తేజస్ ఎయిర్‌క్రాఫ్ట్



జైపూర్: రాజస్థాన్‌లోని జైసల్మేర్ వద్ద ఇండియన్ ఎయిర్‌పోర్స్?కు చెందిన తేజస్ ఎయిర్‌క్రాఫ్ట్ కుప్పకూలింది. శిక్షణ సమయంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.ఓ స్టూడెంట్ హాస్టల్ భవనం వద్ద తేజస్ ఎయిర్‌క్రాఫ్ట్ శకలాలు పడ్డాయి. దీంతో ఆ ప్రదేశంలో భారీ స్థాయిలో మంటలు వ్యాపించాయి. ఎయిర్‌క్రాఫ్ట్ ప్రమాదంలో పైలెట్ సురక్షితంగా బయటపడ్డారు. ఈ విషయాన్ని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ 'ఎక్స్' (ట్విటర్)లో పేర్కొంది.ఈ ఘటనపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. 2001లో తేజస్ ఎయిర్‌క్రాఫ్ట్ సేవలు ప్రారంభమైన తర్వాత ఇలాంటి ప్రమోదం చోటుచేసుకోవటం మొదటిసారి అని అధికారులు తెలిపారు.

## తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీకి ఝలక్



ముంబై : తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీకి మరో ఝలక్. త్వరలో పశ్చిమ బెంగాల్ బారక్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గం సిట్టింగ్ ఎంపీ అర్జున్ సింగ్ పార్టీని వీడనున్నారు.2019లో అర్జున్ సింగ్ టీఎంసీ నుండి బీజేపీలో చేరారు. బీజేపీ నుంచి బరాక్‌పూర్ లోక్‌సభ సీటును దక్కించుకున్నారు. ఎన్నికల్లో గెలిచారు. అయితే 2022లో బీజేపీని వీడి మళ్లీ టీఎంసీకి వచ్చారు. ఇప్పుడు ఆయనే తిరిగి బీజేపీలో చేరనున్నారు.అందుకు ఊతం ఇచ్చేలా టీఎంసీ అధినేత్రి దీదీ సీఏఏ చట్టాన్ని వ్యతిరేకిస్తుంటే బారక్‌పూర్ ఎంపీ మాత్రం స్వాగతించారు. సిటిజన్‌షిప్ అమెండ్‌మెంట్ యాక్ట్(సీఏఏ)పై కేంద్రం తీసుకున్న నిర్ణయం తనకు సంతోషంగా ఉందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.సీఏఏ అమలుతో 2019 లోక్‌సభ ఎన్నికల ఫలితాలే మళ్లీ రిపీట్ అవుతాయని జోస్యం చెప్పారు. దీంతో ఆయన టీఎంసీ నుంచి బీజేపీలోకి చేరడం ఖాయమని ఆ రాష్ట్ర రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.కాగా, 2019 లోక్‌సభ ఎన్నికల్లో కమలం అనూహ్యంగా పుంజుకుంది. ఏకంగా 41 శాతం ఓటింగ్‌తో 42 స్థానాల్లో 18 స్థానాల్ని కైవసం చేసుకుంది. అధికార పార్టీ టీఎంసీ అదే ఎన్నికల్లో 42 శాతం ఓటింగ్‌తో 22 స్థానాల్లో గెలుపొందింది.టీఎంసీ ఇటీవల మొత్తం 42 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. కానీ బరాక్‌పూర్ నుండి అర్జున్ సింగ్‌కు టికెట్ నిరాకరించింది. పార్లమెంటరీ ఎన్నికల నుంచి తప్పుకున్న వారికి అసెంబ్లీ ఎన్నికల్లో స్థానం కల్పిస్తామని పార్టీ పేర్కొంది. అయితే, బలమైన వ్యక్తిగా పరిగణించబడుతున్న అర్జున్ సింగ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకపోవచ్చని సూచించాడు. మీరు పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తారా అని అడిగినప్పుడు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తారా లేదా అనేది కాలమే చెబుతుంది అని అన్నారు.

## అతనికి ఎంపీ టికెట్ ఇస్తే తాడోపేడో తేల్చుకుంటాం.. వార్నింగ్ ఇస్తున్న సీనియర్లు..!

లోక్ సభ ఎన్నికలకు సమయం సమీపిస్తుండటంతో హ్యాట్రిక్ సర్కార్ లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ దూకుడు పెంచింది. తెలంగాణలో అత్యధిక స్థానాలపై కన్నేసిన కషాయ దళం..ఇందుకు అనుగుణంగా పావులు కదుపుతోంది. ఈ క్రమలోనే ఇతర పార్టీల నేతలను సైతం కమలం గూటి చేరుకుని పార్టీ బలోపేతంపై దృష్టి సారించింది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి బీజేపీలో చేరిపోయారు. ఇదే ఇప్పుడు ఆ పార్టీలో తీవ్ర దుమారం రేపుతోంది. సైదిరెడ్డి చేరికపై గుర్రుగా ఉన్న బీజేపీ క్యాడర్.. ఎంపీ టికెట్ మాత్రం ఇవ్వవద్దని తెగేసి చెబుతున్నారు. ఆయనకు ఎంపీ టికెట్ ఇస్తే సీనియర్ నేతలు సైతం తాడోపేడో తేల్చుకుంటామంటున్నారట.పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మూడోసారి విజయం సాధించి, ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ హ్యాట్రిక్ సాధించాలనిప్రత్యేక వ్యూహంతో ముందుకు సాగుతోంది. హైదరాబాద్ ఆనుకుని ఉన్న పార్లమెంటు స్థానాలపై బీజేపీ స్పెషల్ ఫోకస్ చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలపై బీజేపీ ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. ఇప్పటికే భువనగిరి నుంచి బీజేపీ అభ్యర్థిగా మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ను ప్రకటించింది. కానీ నల్లగొండలో బలమైన అభ్యర్థి కోసం బీజేపీ కసరత్తు చేస్తోంది.రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని బీజేపీ, అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటోంది. ఇందులో భాగంగా చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌తో బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి జోరుగా వలసలు జరుగుతున్నాయి. నల్లగొండ లోక్ సభ నియోజకవర్గంలో గట్టి పోటీ ఇవ్వాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డిని పార్టీలో చేర్చుకుని కాషాయ కండువా కప్పారు. ఇదే ఇపుడు ఆ పార్టీలో దుమారం రేపుతోంది. ఆ మాజీ ఎమ్మెల్యే పట్ల బీజేపీ క్యాడర్, జిల్లా పార్టీ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట. తమకు కనీస సమాచారం, సంప్రదింపులు లేకుండా నేరుగా ఎలా చేర్చుకుంటారని ముఖ్యనేతలు, క్యాడర్ బీజేపీ అధిష్ఠానాన్ని ప్రశ్నిస్తోందట. సదరు మాజీ ఎమ్మెల్యే పార్టీలో చేరికపై లోకల్ క్యాడర్ అభ్యంతరం వ్యక్తం చేయడం పార్టీ అధిష్టానానికి పెద్ద తలనొప్పిగా మారిందట.

విభారె



# మళ్లీ సొంత గూటికి మాగుంట



ఒంగోలు, మార్చి 12 ఏపీలో ఎన్నికల సమీపిస్తున్నాయి. ఏ క్షణమైనా ఎన్నికల షెడ్యూల్ వెల్లడయ్యే అవకాశం ఉంది. మరోవైపు పొత్తుల అంశం సైతం క్లైమాక్స్ కు చేరుకుంది. దీంతో చేరికలకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఒంగోలు సిట్టింగ్ ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి టిడిపిలో చేరేందుకు నిర్ణయించారు. ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో పోటీపై సైతం స్పష్టతనిచ్చారు. కొద్ది రోజుల కిందట ఆయన వైసీపీకి రాజీనామా ప్రకటించిన సంగతి తెలిసిందే.గత ఎన్నికల్లో ఎమ్మెల్సీగా ఉన్న మాగుంట శ్రీనివాసుల రెడ్డి టిడిపి నుంచి వైసీపీలోకి చేరారు. జగన్ ఆయనకు ఒంగోలు ఎంపీ సీటు ఇచ్చారు. జగన్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆయన ఎంపీగా గెలిచారు. జగన్ కు అత్యంత ఆత్మీయుడుగా మారారు. గత నాలుగు సంవత్సరాలుగా జగన్ వెన్నంటి నడిచారు. అయితే ఆయన కుమారుడు రాఘవరెడ్డి అనూహ్యంగా ఢిల్లీ లిక్కర్ స్కాంలో చిక్కుకున్నారు. కొద్దిరోజుల పాటు జైలులో ఉన్నారు. బెయిల్ పై బయటకు వచ్చారు. వచ్చే ఎన్నికల్లో రాఘవరెడ్డి ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయాలని భావించారు. ఇదే విషయం జగన్ కు మాగుంట శ్రీనివాసుల రెడ్డి చెప్పగా? ఆయన సానుకూలంగా స్పందించలేదు. పైగా మాగుంట శ్రీనివాసుల రెడ్డికి భారీగా డబ్బులు డిమాండ్ చేసినట్లు వార్తలు వచ్చాయి. అదే సమయంలో మాగుంట శ్రీనివాసులు రెడ్డి గురించి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి రాయబారం నడిపారు. అయినా వర్కౌట్ కాలేదు. ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేరును జగన్ ప్రకటించారు. దీంతో మాగుంట శ్రీనివాసుల రెడ్డి వైసీపీకి రాజీనామా చేశారు. టిడిపిలో చేరేందుకు నిర్ణయించారు. సరైన వేదిక చూసి టిడిపిలో చేరుతామని ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో తన కుమారుడు రాఘవరెడ్డి పోటీ చేస్తారని చెప్పుకొచ్చారు.మాగుంట కుటుంబానిది సుదీర్ఘ రాజకీయ నేపథ్యం. ఎక్కువకాలం ఆ కుటుంబం ఎంపీగా ప్రాతినిధ్యం వహించింది. 2014 ఎన్నికల తర్వాత మాగుంట శ్రీనివాసుల రెడ్డి టిడిపిలో చేరారు. చంద్రబాబు ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. కానీ గత ఎన్నికలకు ముందు మాగుంట శ్రీనివాసుల రెడ్డి వైసీపీలో చేరారు. ఇప్పుడు మరోసారి టిడిపిలోకి వస్తున్నారు. మాగుంట చేరికతో ప్రకాశం జిల్లాలో రాజకీయ సమీకరణలు ఒక్కసారిగా మారిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి.గత ఎన్నికల్లో ప్రకాశం జిల్లా నుంచి టిడిపి తరఫున నలుగురు ఎమ్మెల్యేలు గెలిచారు. జగన్ ప్రభంజనంలో సైతం ఈ జిల్లాలో మెరుగైన ఫలితాలను టిడిపి సాధించింది. ఇప్పుడు మాగుంట చేరికతో దాదాపు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలను కూటమి అభ్యర్థులు గెలుచుకుంటారని అంచనాలు ఉన్నాయి. మరోవైపు వైసీపీ వ్యూహాత్మకంగా చిత్తూరు జిల్లాకు చెందిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఎంపీగా రంగంలోకి దించింది. అయితే అది మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డికి ఇష్టం లేదు. ఈ తరుణంలో టిడిపి ఎంపీ అభ్యర్థిగా మాగుంట రాఘవరెడ్డి బరిలో దిగే ఛాన్స్ కనిపిస్తోంది. దీంతో ఇక్కడ గట్టి ఫైట్ ఉంటుందన్నది ఒక అంచనా. అయితే మారిన రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వంపై వ్యతిరేకతతో టిడిపికే మొగ్గ కనిపిస్తోంది అన్న విశ్లేషణలు ఉన్నాయి. మరి ఎలాంటి ఫలితం వస్తుందో చూడాలి.

## కలకలం రేపుతున్న గీతాంజలి ఆత్మహత్య

గుంటూరు, మార్చి 12, తెనాలిలో గీతాంజలి అనే మహిళ ఆత్మహత్య చేసుకోవడం రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపుతోంది. గీతాంజలి ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం అని వైసీపీ నేతలు అంటున్నారు. ఇటీవల గీతాంజలి తనకు జగనన్న కాలనీలో ఇళు మంజూరు కావడం పట్ల, అమ్మఒడి పథకం ద్వారా లబ్ధి పొందడం పట్ల ఆనందం వ్యక్తం చేసింది. కానీ ఆ విషయం వైరల్ కావడంతో.. భరించలేని టీడీపీ, జనసేన పార్టీ శ్రేణులు ఆమెను కాకుల్లా పొడిచి ఆమెను సోషల్ మీడియాలో ట్రోల్స్ చేశాయని ఆరోపించారు. సోషల్ మీడియాలో ట్రోల్స్, వేధింపులు భరించలేక చివరికి ఆమె ఆత్మహత్య చేసుకునేలా చేశారంటూ మండిపడ్డారు. గీతాంజలి ఆత్మహత్యకు కారకులైన వారిపై చట్టం కఠిన చర్యలు తీసుకుంటుందని, ఆమె కుటుంబానికి అన్ని విధాలా వైసీపీ అండగా నిలుస్తుందన్నారు. ఆ మహిళ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వైసీపీ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది.గీతాంజలి కుటుంబాన్ని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పరామర్శించారు. జగన్ ప్రభుత్వం నుంచి పథకాలు వచ్చాయి అని మీడియాతో సంతోషంగా చెప్పినందుకు అమాయకురాలిని టీడీపీ , జనసేన సోషల్ మీడియా ద్వారా దారుణంగా ట్రోల్ చేసి ఆత్మహత్య చేసుకునేలా చేశాయని ఆరోపించారు. టీడీపీ, జనసేన సోషల్ మీడియా కార్యకర్తలు చేసిన మానసిక దాడి అత్యంత బాధాకరం అన్నారు. గీతాంజలి కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున అన్ని విధాల ఆదుకుంటాం. బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు. గీతాంజలి ఆత్మహత్యపై టీడీపీ స్పందించింది. సీఎం వైఎస్ జగన్ సిద్ధం సభ అట్టర్ ఫ్లాప్ కావడంతో, జనం దృష్టిని మరల్చడానికి వైసీపీ పేటీఎం బ్యాచ్ మరో ఫేక్ ప్రచారానికి దిగిందన్నారు. అప్పటికప్పు డు లోకేష్ పేరు మీద ఫేక్ పోస్టులు సృష్టించి దుష్ప్రచారం చేస్తున్నారని.. రాష్ట్ర ప్రజలు ఇలాంటి ఫేక్ ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండండాలని ఎక్స్‌లో టీడీపీ పోస్ట్ చేసింది. టీడీపీ సోషల్ మీడియా దెబ్బకు గీతాంజలి అనే పేటీఎం మహిళ చనిపోయింది. జగన్ ను పొగిడితే ఎలా ఉంటుందో చెప్పడానికి ఇదే ఉదాహరణ. ఇళ్ల పట్టా ఇస్తే మడిచి పెట్టుకోండి. అంతేగానీ మైకు ముందుకొచ్చి అరవకండి. తెలుగుదేశం, జనసేన సోషల్ మీడియా సైన్యం తెగిస్తే మీరు తట్టుకొని నిలబడలేరు' అని నారా లోకేష్ పేరిట తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్ట్ వైరల్ అయింది. కానీ అది ఫేక్ పోస్ట్ అని, లోకేష్ ట్విట్టర్ అకౌంట్ కాదని అని టీడీపీ క్లారిటీ ఇచ్చింది.

## 175 నియోజకవర్గాల్లో పవన్ ప్రచారం



విజయవాడ, మార్చి 12 ,:జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన వెంటనే ఆయన ప్రచారంలో పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. మొత్తం 175 నియోజకవర్గాలనూ ఆయన చుట్టిరానున్నారు. ఒకేరోజు 3,4 నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహించేందుకు ఆయన హెలీకాప్టర్ వినియోగించనున్నారు. ఈమేరకు అధికారుల నుంచి ముందస్తు అనుమతులు సైతం తీసుకున్నారు. ఇప్పటికే మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌లో సైతం ట్రయల్ రన్ నిర్వహించారు. జనసేన ప్రణాళికలు సిద్ధం తెలుగుదేశం, జనసేన, బీజేపీ మధ్య పొత్తు కుదరింది. ఢిల్లీలో అమిత్‌షా సమక్షంలో చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ జరిపిన చర్చల్లో సీట్ల సర్దుబాటు సైతం తేలిపోవడంతో నేతలు ప్రచారంపై ముమ్మరంగా దృష్టిసారించనున్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన వెంటనే పవన్ కల్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించేలా జనసేన ప్రణాళికలు సిద్ధం చేసింది. జనసేన పోటీచేసే అభ్యర్థుల తరపునతోపాటు కూటమి తరపున పోటీ చేసే తెలుగుదేశం, బీజేపీ అభ్యర్థుల తరఫున ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ రెండు నెలలపాటు ఆయన జనంలోనే ఉండే? ప్రచార ఏర్పాట్లు చేస్తున్నారు. ఒకేరోజు రెండు, మూడు నియోజకవర్గాల్లో ఆయన పర్యటించేలా ప్రణాళికలు రూపొందుతున్నాయి. దీనికోసం ఆయన హెలీకాప్టర్ వినియోగించనున్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఒకచోటకు హెలీకాప్టర్‌లో వెళ్లనున్న జనసేనాని... అక్కడి నుంచి మిగిలిన ప్రాంతాలకు వారాహి బస్సులో వెళ్లి అభ్యర్థుల తరపున ప్రచారం చేయనున్నారు. రోడ్‌షోలు, ర్యాలీలు, బహిరంగ సభల్లో పవన్ ప్రసగించనున్నారు. కూటమి అభ్యర్థుల గెలుపుకోసం విస్తృతంగా జనంలోకి వెళ్లనున్నట్లు జనసేన నేతలు తెలిపారు. పవన్ పర్యటనకు వీలుగా ఇప్పటికే జనసేన కార్యాలయం ఆవరణలో హెలీప్యాడ్ సైతం సిద్ధం చేశారు. ఆయా నియోజకవర్గాల్లోనూ తెలుగుదేశం నేతలతో సమన్వయం చేసుకుంటూ కొత్త హెలీప్యాడ్‌లు సైతం నిర్మిస్తున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని హెలీకాప్టర్ ప్రయాణాలకు, హెలీప్యాడ్‌ల నిర్మాణానికి ముందుగానే అధికారుల అనుమతి తీసుకుంటున్నారు. గతంలోనూ ఆయన భీమవరం పర్యటనకు బయలుదేరగా....అనుమతి లేదంటూ అధికారులు అడ్డుకోవడంతో పవన్ పర్యటన అర్థాంతరంగా రద్దు చేసుకున్నారు. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందుగానే అన్ని రకాల అనుమతులు తీసుకోనున్నారు. చంద్రబాబుతో కలిసి ఉమ్మడి సభల్లో పాల్గొననున్న పవన్ కల్యాణ్ మిగిలిన రోజుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఎన్నికలు ముగిసే వరకు ఆయన షూటింగ్ లు సైతం రద్దు చేసుకున్నారు. ఇక ఈసారి లోక్ సభ ఎన్నికల బరిలో దిగనున్న పవన్ కల్యాణ్...కాకినాడ నుంచి పోటీ చేయనున్నట్లు సమాచారం.అందుకు అనుగుణంగానే కాకినాడ లోక్‌సభ పరిధిలోనే పవన్ కల్యాణ్ విస్తృతంగా పర్యటించేలా ఏర్పాట్లు సాగుతున్నాయి.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 25 ప్రచార రథాలు పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహిస్తున్నాయి. ఒక్కో వాహనంలో ముగ్గురు ప్రచారసారథులు అన్ని నియోజవర్గాల్లో పర్యటించనున్నారు. జనసేన సిద్ధాంతాలు, పవన్ ప్రసంగాలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు. వాహనాలపై పార్టీ జెండా, గాజుగ్లాసు గుర్తులను ముద్రించిన కార్లు ఆయా నియోజవర్గాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. తెలుగుదేశం అభ్యర్థులు ఉన్నచోట జనసేన ప్రచార రథాలు ప్రచారం నిర్వహిస్తున్నాయి.

# హిందుపురం నుంచి పరిపూర్ణానంద

అనంతపురం, మార్చి 12 త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా వెళ్తున్నాయి. దాంతో ఏపీ నుంచి ఎంపీ అభ్యర్థులపై కసరత్తు జరుగుతోంది. మూడు పార్టీల పొత్తు ఖరారు కాగా, సీట్ల పంపకాలు దాదాపుగా ముగిశాయి. మాజీ సీఎం చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత ఢిల్లీకి వెళ్లి బీజేపీ పెద్దలు, కేంద్ర మంత్రి అమిత్ షాతో చర్చలు జరపడం తెలిసిందే. బీజేపీ ఇదివరకే లోక్ సభ ఎన్నికలకు తొలి విడతలో 195 మంది అభ్యర్థులను ప్రకటించింది. రెండో జాబితా త్వరలోనే విడుదల చేసేందుకు పార్టీ అధిష్టానం అభ్యర్థులను ఖరారు చేసింది. ఏపీ నుంచి బీజేపీ పోటీ చేయనున్న 6 స్థానాల్లో ఒక అభ్యర్థిగా స్వామి పరిపూర్ణానంద పేరును అధిష్టానం ఖరారు చేసిందిటీడీపీ 17 పార్లమెంట్ స్థానాల్లో, బీజేపీ 6 స్థానాల్లో, జనసేన 2 లోక్ సభ స్థానాల్లో పోటీ చేయనున్నాయి. పొత్తులో భాగంగా రాయలసీమ నుంచి హిందూపురం, రాజంపేట పార్లమెంట్ స్థానాల నుంచి బీజేపీ బరిలోకి దిగనుంది. హిందూపురం బీజేపీ అభ్యర్థిగా స్వామి పరిపూర్ణానంద పేరును పార్టీ అధిష్టానం నిర్ణయించింది. ఈ సీటు కోసం పలువురు నేతలు పోటీ పడినప్పటికీ.. ఆర్ఎస్ఎస్ నుంచి బలమైన మద్దతు ఉండడంతో పరిపూర్ణానంద స్వామి వైపు బీజేపీ మొగ్గు చూపింది. త్వరలోనే దీనిపై అధికారిక విడుదల చేయనున్నారు. తాను ఇక్కడి నుంచి పోటీ చేస్తానని ఇటీవల ఏబీపీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో సైతం స్వామిజీ చెప్పారు. పరిపూర్ణానంద ఆశించినట్లుగా ఆయన ఈ లోక్‌సభ ఎన్నికల బరిలో నిలవనున్నారు. హిందూపురంలో కాషాయ జెండా ఎగురవేయాలని ధీమాగా ఉన్నారు. రాజంపేట పార్లమెంట్ స్థానానికి బీజేపీలో ఇద్దరు సీనియర్ నేతలు పోటీ పడుతున్నారు. వీరిలో ఒకరు ఉమ్మడి ఏపీ మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కాగా, మరొకరు బీజేపీ సీనియర్ నేత, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వై సత్యకుమార్. వీరిద్దరూ తీవ్రస్థాయిలో రాజంపేట సీటు కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. బీజేపీలో సీనియర్ నేతలు, ఆర్ఎస్ఎస్ నుంచి కొంత వరకు సత్యకుమార్‌కు సపోర్ట్ ఉందని చెబుతున్నారు. ఆర్థికంగా బలమైన నేత కావవడంతో గెలుపు అవకాశాలు ఉంటాన్న భావనతో మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేరును బీజేపీ అధిష్టానం పరిశీలలిస్తున్నట్టు చెబుతున్నారు. ఈ ఇద్దరు నేతలు తమ తమ స్థాయిల్లో సీటు కోసం ప్రయత్నాలను సాగిస్తున్నారు. ఇప్పటికే వీరిద్దరు నేతలు బీజేపీ కీలక నేతలను కలుస్తూ తమకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఇద్దరిలో ఎవరికి సీటు కేటాయించినా పోటీ ఆసక్తిగా మారనుంది. చిత్తూరు జిల్లాలో మరీ ముఖ్యంగా పీలేరులో మాజీ సీఎం కిరణ్ కుమార్, ప్రస్తుత వైసీపీ సీనియర్ నేత, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మధ్య ఏళ్ల నుంచి రాజకీయ వైరం ఉంది. వీరిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉంది. ప్రస్తుతం రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు మిథున్‌రెడ్డి ఉన్నారు. రాజకీయంగా ప్రత్యర్థి కుటుంబానికి చెందిన వ్యక్తి ఉండడంతో తనకు అవకాశం ఇవ్వాలని, గెలిచి తన రాజకీయ ప్రత్యర్థిపై ప్రతీకారం తీర్చుకునే అవకాశాన్ని కల్పించాలని కిరణ్‌కుమార్ రెడ్డి కోరుతున్నట్టు చెబుతున్నారు. ఆర్థికంగా బలంగా ఉండడంతోపాటు మాజీ సీఎంగా రాష్ట్రమంతటా కాకుండా స్థానికులకు బాగా తెలిసిన వ్యక్తి కావడంతో కలిసి వస్తుందన్న భావనలో పార్టీ అధిష్టానం ఉంది. అయితే, సత్యకుమార్ పార్టీలోనే ఏళ్ల తరబడి ఉన్న వ్యక్తి కావడం, పార్టీకి లాయల్ కేండిడేట్ కావడంతో పునరాలోచనలో అధిష్టానం పడినట్టు తెలుస్తోంది. మరి వీరిద్దరిలో ఎవరి లాబీయింగ్ గెలుస్తుందో.. వారికే రాజంపేట సీటు లభించే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.


## 144+ 17, 21+2, 10+6

### ఇవీ మూడు పార్టీల లెక్కలు

విజయవాడ, మార్చి12, తొలి భేటీలోనే సీట్ల సర్దుబాటుపై స్పష్టత వచ్చింది. టీడీపీ 144 అసెంబ్లీ స్థానాలు, 17 ఎంపీ స్థానాలకు పోటీ చేయనుండగా, బీజేపీ - జనసేనకు కలిపి 31 అసెంబ్లీ సీట్లు, 8 లోకసభ స్థానాల్లో బరిలోకి దిగానున్నాయి. ఇందులో జనాసేన 21 అసెంబ్లీ స్థానాలకు పరిమితం కాగా, బీజేపీ 10 స్థానాల్లో పోటీ చేయనుంది. టీడీపీ 17 ఎంపీ స్థానాల్లో, బీజేపీ 6, జనసేన 2 లోక్ సభ స్థానాల్లో పోటీ చేస్తుంది. కీలకమైన తొలి భేటీలో టీడీపీ ఒక్క సీటు, జనసేన మూడు సీట్లు ఇవ్వడంతో బీజేపీకి మరో 4 అసెంబ్లీ స్థానాలు పెరిగాయి. మంగళవారం అభ్యర్థులు, సీట్లపై మరోసారి సమావేశం కానున్నారు.ప్రధాని మోదీ నాయకత్వంలో లోక్‌సభ, బీజేపీ కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నట్లు కూటమి పార్టీలు సంయుక్త ప్రకటన చేశాయి. ఏపీ అభివృద్ధి, ప్రజల స్థితి గతులు మెరుగు పరిచేందుకు మూడు పార్టీలు రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నామని, ఎన్డీఏ భాగస్వాములుగా ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని ఓ ప్రకటనలో తెలిపారు. తమ కూటమిని ఆశీర్వదించాలని ఏపీ ప్రజలను చంద్రబాబు కోరారు. బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల అభ్యర్థులకు ఓట్లు వేసి తమను గెలిపించి, ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు

# బీజేపీతో ఎందుకు విడిపోయారు? ఎందుకు కలిశారు

విజయవాడ, మార్చి 12 రానున్న సార్వత్రిక ఎన్నిలకు రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు సిద్ధమయ్యాయి. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోయే పార్టీలు ఎవరన్న దానిపై స్పష్టత వచ్చింది. మొన్నటి వరకు టీడీపీ, జనసేన కూటమిలో బీజేపీ ఉంటుందా..? ఉండదా..? అన్న అనుమానాలకు తెరదించుతూ మూడు పార్టీలు కలిపి రానున్న ఎన్నికల్లో పోటీ చేయనున్నాయి. దీంతో పొత్తు చర్చలకు దాదాపు ముగింపు పలికినట్టు అయింది. అయితే ఇక్కడే పలు ప్రశ్నలు కూటమి నేతలు వైపు ఉత్పన్నమవుతున్నాయి. 2014 ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ కూటమిగా పోటీ చేశాయి. ఆ పార్టీ అభ్యర్థులకు జనసేన సపోర్ట్ చేసింది.ఎన్నికలకు ఏడాది సమయం ఉండనగా ఎన్‌డీఏ కూటమి నుంచి తెలుగుదేశం పార్టీ బయటకు వచ్చేసింది. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఢిల్లీ వేదికగా నిరసన దీక్ష చేపట్టి మరీ.. ప్రధాని మోదీ భార్య గురించి, కుటుంబం గురంచి ప్రశ్నలు సంధించారు. తిరుపతి పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి అమిత్ షాపై తెలుగుదేశం పార్టీ కార్యాకర్తలు రాళ్లు కూడా రువ్వారు. పవన్ కల్యాణ్ కూడా కేంద్ర పెద్దలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పాచిపోయిన లడ్డూలు ఇచ్చారంటూ ఆరోపణలు ఇచ్చారు. గత ఎన్నికల సమయంలో నచ్చని, రాష్ట్రానికి ఏమీ చేయని బీజేపీ నేతల చేయి పట్టుకుని.. వచ్చే ఎన్నికల్లో నడిచేందుకు సిద్ధం కావడం పట్ల అనేక ప్రశ్నలు సాధారణ ప్రజలు నుంచే కాకుండా ఓటర్ల నుంచి ఉత్పన్నమవుతున్నాయి. గతంలో రాష్ట్రానికి బీజేపీ అన్యాయం చేస్తోందంటూ.. బయటకు వచ్చిన తెలుగుదేశం పార్టీ ఇప్పుడు ఏం చేసిందని ఆ పార్టీతో కలిసి వెళుతున్నారన్న ప్రశ్నలు వస్తున్నాయి..గత సార్వత్రిక ఎన్నికలకు ముందు వరకు బీజేపీతో పయనించిన చంద్రబాబు, పవన్ కల్యాణ్.. ఎన్నికలకు ముందు దూరమయ్యారు. ఈ సమయంలో బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పాచిపోయిన లడ్డూలు ఇచ్చారంటూ పవన్ బీజేపీపై దుర్భాషలాడారు. చంద్రబాబు అయితే దీక్షలు పెట్టి మరీ రాష్ట్రానికి బీజేపీ అన్యాయం చేసిందంటూ ఆరోపించారు. ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదని, పోలవరానికి నిధులు రాకుండా చేశారని, లోటు బడ్జెట్ పూడ్చలేదని, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, అభివృద్ధికి నిధులు కేటాయించలేదని, విభజన హామీల అమలులో కేంద్రం పూర్తిగా రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేసిందంటూ చంద్రబాబు బీజేపీపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్ర మంత్రివర్గంలో ఉన్న టీడీపీ చెందిన మంత్రులు కూడా కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ రాజీనామాలు చేశారు. దేశాన్ని పాలించే హక్కు బీజేపీ నేతలకు లేదంటూ తీవ్ర స్థాయిలో చంద్రబాబు వ్యాఖ్యానించారు. గతంలో తీవ్రంగా విభేదించిన బీజేపీతో ఇప్పుడు ఏరికోరి మరీ పొత్తు పెట్టుకోవడంపైనా అనేక విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రానికి గతంలో అన్యాయం చేసిన బీజేపీతో ఇప్పుడు చంద్రబాబు ఎలా పొత్తు పెట్టుకుంటున్నారంటూ పలువరు ప్రశ్నిస్తున్నారు. విభజన తరువాత బీజేపీ గడిచిన పదేళ్లలో ఏ హామీలను నెరవేర్చిందని, భవిష్యత్‌లో ఏం చేస్తారన్న హామీ చంద్రబాబు మళ్లీ కలిశారన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇప్పటికీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రైల్వే జోన్, రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరం పూర్తి వంటి అంశాలను కేంద్రం గాలికి వదిలేసిందని, అటువంటి బీజేపీతో పొత్తుపెట్టుకోవడం ద్వారా సాధారణ ఓటర్లను ఎలా ఆకట్టుకుంటారన్న ప్రశ్నలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. గతంలో చంద్రబాబు బీజేపీపై చేసిన విమర్శలను ఇప్పుడు అధికార వైసీపీ కూడా చంద్రబాబును ప్రశ్నిస్తోంది. బీజేపీతో ఎందుకు పొత్తు పెట్టుకున్నారో చెప్పాలంటూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల కూడా ప్రశ్నించారు. ఈ క్రమంలో సాధారణ ఓటర్ల ఆలోచన ఎలా ఉంటుందన్న దానిపైనా ఆసక్తి నెలకొంది. రాష్ట్రానికి బీజేపీ గడిచిన పదేళ్లుగా అన్యాయం చేసిందన్న భావన ఎక్కువ మందిలో ఉంది. ఈ నేపథ్యంలో కూటమికి అటువంటి వారి ఓట్లు ఎలా ట్రాన్స్‌ఫర్ అవుతాయన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు.. పొత్తు ధర్మం ప్రకారం ఓట్లు వేస్తారు సరే. కానీ, ఏ పార్టీకి సంబంధం లేని, రాష్ట్రంలో జరిగే అభివృద్ధి, సంక్షేమం, కేంద్రం అందించే సహకారం వంటి అంశాలను మాత్రమే చూసి ఓట్లేసే ఎంతో మంది ఇప్పుడు కూటమికి ఏం చూసి ఓట్లేస్తారన్న ప్రశ్నలు కొన్ని వర్గాలు నుంచి, రాజకీయ విశ్లేషకులు నుంచి వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో భారీ ఎత్తున ప్రధాని మోదీతో సభను నిర్వహించడం ద్వారా అనేక హామీలను ఇచ్చేందుకు కూటమి నేతలు సిద్ధమవుతున్నారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయనప్పుడు.. ఇప్పుడు ఇచ్చే హామీలను ఎంత వరకు అమలు చేస్తారన్న భావన ప్రజల్లో ఉండే అవకాశముందని చెబుతున్నారు. చూడాలి మరి బీజేపీ, టీడీపీ, జనసేన కూటమికి ప్రజల నుంచి ఏ స్థాయిలో ఆదరణ ఉంటోందో.




## రంజుగా రంపచోడవరం

రాజమండ్రి, మార్చి 12 తూర్పు గోదావరి జిల్లాలోని ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గం రంపచోడవరం. ఇప్పటి వరకు ఈ నియోజకవర్గంలో 13సార్లు ఎన్నికలు జరిగాయి. ఐదుసార్లు కాంగ్రెస్, ఆరుసార్లు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించగా, గడిచిన రెండు ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు ఇక్కడ విజయాన్ని దక్కించుకున్నారు. ఈ నియోజకవర్గంలో 2,25,007 మంది ఓటర్లు ఉండగా, పురుష ఓటర్లు 1,11,274 మంది ఉన్నారు. మహిళా ఓటర్లు 1,13,721 మంది ఉన్నారు. మహిళా ఓటర్లు అధికంగా ఉండి గెలుపును ప్రభావితం చేయనున్నారు.ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే తెలుగుదేశం పార్టీకి ఎక్కువ సార్లు ఇక్కడ విజయాలను దక్కించుకుంది. ఈ నియోజకవర్గంలో తొలిసారి 1962లో ఎన్నికలు జరిగాయి. తొలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన చోడి మల్లిఖార్జున విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి స్వతంత్ర పార్టీ నుంచి పోటీ చేసిన కె రామిరెడ్డి విజయాన్ని దక్కించుకున్నారు. 410 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1967లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన చోడి మల్లిఖార్జున మరోసారి విజయాన్ని దక్కించుకున్నారు. స్వతంత్ర పార్టీ నుంచి పోటీ చేసిన కారం బాపన్న దొరపై 3,330 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1972లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన టి రత్నబాయి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన జి ప్రకాశరావుపై 8837 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1978లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన గొర్రెల ప్రకాశరావు ఇక్కడ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి జనతా పార్టీ నుంచి పోటీ చేసిన టి రత్నాబాయిపై 14,194 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1983లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన చిన్నం జోగారావు ఇక్కడ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన గొర్రెల ప్రకాశరావుపై 5293 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1985లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన చిన్నం జోగారావు మరోసారి విజయాన్ని దక్కించుకున్నారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన గొర్రెల ప్రకాశరావుపై 9690 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1989లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన ఎస్ వెంకటేశ్వరరావు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన టి రత్నాబాయిపై 2866 ఓట్ల తేడాతో గెలుపొందారు.1994లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన ఎస్ వెంకటేశ్వరరావు విజయాన్ని దక్కించుకున్నారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన కారం సావిత్రిపై 8007 ఓట్ల తేడాతో గెలుపొందారు. 2004లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన చిన్నంబాబూ రమేష్ విజయాన్ని దక్కించుకున్నారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన పి వెంకటరమణారెడ్డిపై 6673 ఓట్ల తేడాతో గెలుపొందారు.

## వందే భారత్ రైలు డోన్ లో ఆపాలి....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- మార్చి 12 నిత్యం రద్దీగా ఉండే డోన్ రైల్వే స్టేషన్ నందు వందే భారత్ రైలు సేవలు అందుబాటులో కీ రావాలి అని బీజేపీనాయకులు స్టేషన్ మేనేజర్ వెంకటేశ్వర్లు కు మంగళవారం వినతి పత్రం అందజేశారు, అనంతరం వారు మాట్లాడుతూ దక్షిణ భారత దేశం లోనే ముఖ్య మైన జంక్షన్ లలో డోన్ ఒకటి అని డోన్ మీదుగా పది రాష్ట్ర లకు చెందిన ప్రజలు ప్రయాణం సాగిస్తుంటారు అని, డోన్ జంక్షన్ చాలా ముఖ్యమైంది కావున డోన్ జంక్షన్ నందు వెంటనే స్టాపింగ్ ఏర్పాటు చేయాలి అని బీజేపీ నాయకులు కోరారు, ఈ కార్యక్రమం లో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త కాపు హేమసుందర్ రెడ్డి, ఎస్ టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడసారి శివశంకర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేసీ మద్దిలేటి, ఎస్ టీ మోర్చా జిల్లా అధ్యక్షులు డబ్బాలదేవేంద్ర, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్మీ రామయ్య, జిల్లా కార్యదర్శి వడ్డే మహారాజు, ప్యాపిలి మండలఅధ్యక్షులు దామోదర్ నాయుడు,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడి అశోక్ కుమార్, జిల్లా ఓబీసీ హాస్టల్ కన్వీనర్ ఔక్ వెంకటేశ్వర్లు, ఓబీసీ జిల్లా కార్యదర్శి నాగార్జున, భరణి చంద్ర,మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీ ని కలిసిన బీ ఎస్ ఎఫ్ అదికారులు



-----విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 12-నంద్యాల జిల్లా ఎస్పీ కె .రఘువీర్ రెడ్డి గారిని జిల్లా పోలీసు కార్యాలయం నందు బీ ఎస్ ఎఫ్ అదికారులు మర్యాదపూర్వకంగా కలుసుకొన్నారు.అనంతరం జిల్లా ఎస్పీ బీ ఎస్ ఎఫ్ అదికారులతో జిల్లా బౌగోళిక పరిస్థితులు,జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లగురించి అక్కడ నెలకొన్న పరిస్తుల గురించి వివరిస్తు రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడుటకు మీవంతు సహకారం అందించాలని తెలియజేయడం జరిగింది.అనంతరం వారికి,వారి సిబ్బందికి ఏర్పాటు చేసిన వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకొని ఏదైనా సమస్య ఉంటే తనకు సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ సమావేశం నందు జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ ఎఆర్ చంద్రబాబు ,బీ ఎస్ ఎఫ్ ఎస్పీ శ్యామ్ అడిషనల్ ఎస్పీ నీరజ్ పాల్గొన్నారు.

## అందుబాటులో ఉంటాం అండగా ఉంటాంకొనసాగుతున్న టిడిపిలో చేరికలు

ఆళ్ళగడ్డ ప్రతినిధి మార్చి 12 విభారె న్యూస్ :- తమ మీద నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరిన వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీమంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. నియోజవర్గంలోని చాగలమర్రి మండలం పెద్దవంగలి గ్రామానికి చెందిన పలువురు మంగళవారం మాజీమంత్రి భూమా అఖిలప్రియ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.బిజెపి నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న కిషోర్ రెడ్డి వైస్సార్సీపీ లో చేరడంతో ఆయన వెంట ఉన్న నాయకులు టీయన్ యల్ పుల్లయ్య, ఓబయ్య, మల్లెవేముల గ్రామం హరి చంద్రారెడ్డి, కొలమూపేట గ్రామం నరసింహారెడ్డి,డీ కొత్తపల్లి గ్రామం నుంచి. విక్రమ సింహ రెడ్డి, రమణ రెడ్డి, నాగేశ్వరావు, లక్ష్మయ్య తదితరులు అసంతృప్తి చెంది వారి అనుచర వర్గంతో కలిసి భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా అఖిలప్రియ మాట్లాడుతూ చంద్రబాబుపై నమ్మకంతో, తమపై అభిమానంతో టిడిపిలో చేరిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటామన్నారు. నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి నానాటికి ఆదరణ పెరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చాగలమర్రి మండలం చెందిన పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# త్రిబుల్ ఆర్ హాలీమ్ సెంటర్ ప్రారంభం

---ప్రారంభించిన నంద్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు లక్ష్మీ నరసింహా యాదవ్



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 12-నంద్యాల పట్టణం పద్మావతి నగర్ సమీపంలో పీఎంజే జ్యువెలర్స్ ఎదురుగా త్రిబుల్ ఆర్ హాలీం సెంటర్ ను నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ ప్రారంభించారు. త్రిబుల్ ఆర్ హాలీం సెంటర్ నిర్వాహకులు మసూల్దార్ అబ్దుల్ రహిమాన్, జుబేర్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హాలీమ్ సెంటర్ ను మంగళవారం లక్ష్మీ నరసింహ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఒక్క పొద్దు (రోజా) ఉండే రోజాదారులకు ఈ యొక్క హలీం బలవర్ధకమైన ఆహారం అని త్రిబుల్ ఆర్ హాలీం సెంటర్ ను ఆదరించాలని ఆయన కోరారు. కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ తీసుకునే బలవర్ధకమైన ఆహారము హాలీం అని ఆయన పేర్కొన్నారు. నిర్వాహకులు మసూల్దార్ అబ్దుల్ రహిమాన్, జుబేర్ లు మాట్లాడుతూ టెస్ట్ మే బెస్ట్, త్రిబుల్ఆర్ ఎవరెస్ట్ అనే నినాదంతో ఈ యొక్క హాలీం సెంటర్ ను హైదరాబాద్ కు చెందిన బావర్చి వంట మాస్టర్ లతో తయారు చేయడం జరుగుతుందని మా యొక్క హాలీం సెంటర్ ను ఆదరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫరూక్, ముత్యాల మమ్మద్ రఫీ, శేఖర్, పఠాన్ హాబీబ్ ఖాన్, ఖాదర్ వలి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి 14వ ఆవిర్భావ వార్షికోత్సవ వేడుకలు





----విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 12-దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీమంత్రి శిల్పా మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ ప్రసాద్, ప్రముఖులుదివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ఆర్ మరణం తర్వాత వారి తనయుడు జగన్మోహన్ రెడ్డి వేసిన బాటలో మనమంతా ఐకమత్యంగా కలసి పయనించి 14 వ వైయస్సార్ పార్టీ ఆవిర్భావ వార్షికోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి పేర్కొన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ముందుగా డా. వైయస్సార్ చిత్రపటానికి దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీమంత్రి శిల్పా మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ ప్రసాద్, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, పట్టణ ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్ప మోహన్ రెడ్డి మాట్లాడుతూ... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రారంభించి 13 వసంతాలు పూర్తి చేసుకుని 14వ ఆవిర్భావ వార్షికోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో శుభ పరిణామం అన్నారు. నాడు పావురాల గుట్టలో దివంగత ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి దురదృష్టకర పరిస్థితిలో మృతి చెందడం అందరిని కలచివేసిందన్నారు. తండ్రి మరణాంతరం తనయుడు జగన్మోహన్ రెడ్డి కృంగిపోకుండా తండ్రి గౌరవాన్ని నిలబెట్టేందుకు ఒంటరిగా ప్రస్తానాన్ని, పోరాటాన్ని ప్రారంభించారన్నారు. జగన్మోహన్ రెడ్డి వేస్తున్న బాటలో మనమంతా అడుగు వేస్తూ రానున్న ఎన్నికల్లో విజయం సాధించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృత రాజ్ ,రాష్ట్రబెస్ట్ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, అటూఅ డైరెక్టర్ కలాం భాష ,మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, ఫామ్ షావలి, నంద్యాల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అడ్డగళ్ల మల్లికార్జున, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నంద్యాల జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు టివి రమణ, నంద్యాల పట్టణ అధ్యక్షులు, నంద్యాల పట్టణ సచివాలయ కన్వీనర్లు, వైసీపీ కౌన్సిలర్, కోఆప్షన్ సభ్యులు వార్డు ఇన్చార్జులు మరియు వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ఆశయ సాధనే లక్ష్యం



ఆళ్ళగడ్డ ప్రతినిధి మార్చి 12 విభారె న్యూస్ :- తల్లిదండ్రులు భూమా శోభానాగిరెడ్డి, భూమా నాగిరెడ్డిల ఆశయ సాధనే తమ లక్ష్యమని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, భార్గవరామ్ దంపతులు మాజీ మంత్రి సోదరులు భూమా జగద్విఖ్యాత రెడ్డి అన్నారు. భూమా నాగిరెడ్డి వర్ధంతి సందర్భంగా భూమా ఘాట్ లో భూమా శోభానాగిరెడ్డి , భూమా నాగిరెడ్డి సమాధుల వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా భూమా నాగిరెడ్డి శోభా నాగిరెడ్డి కృషి చేశారన్నారు. నియోజవర్గంలోని కార్యకర్తలకు నాయకులకు నిరంతరం అందుబాటులో ఉండి నియోజకవర్గ అభివృద్ధికి తల్లిదండ్రులు చూపిన మార్గంలో నడుస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అందరి అజెండా నంద్యాలలో టిడిపి జెండా ఎగరవేయడమే

---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 12-. పట్టణంలో టీడీపీ అధిష్టానం ఆదేశాలతో మంగళవారం టీడీపీ సీనియర్ నేత ఏవీ సుబ్బారెడ్డి గారి స్వగృహంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గారి అధ్యక్షతన, ఏవి సుబ్బారెడ్డి , టీడీపీ అభ్యర్థి మాజీ మంత్రి ఫరూక్ , మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శివనాగిరెడ్డి , తదితరులు హాజరై భవిష్యత్ కార్యాచరణకై చర్చించారు . నంద్యాల నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి ఫరూక్ ను గెలిపించడమే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేస్తామని పేర్కొన్నారు.



## కులగణన కాంగ్రెస్ గ్యారంటీ: జైరామ్ రమేష్

నందుర్బార్ (మహారాష్ట్ర): కులగణన చేపట్టడం తమ పార్టీ గ్యారంటీ అని కాంగ్రెస్ నేత జైరామ్ రమేష్ మంగళవారం మహారాష్ట్రలోని నందుర్బార్‌లో చెప్పారు. రాహుల్ గాంధీ సారథ్యంలోని 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' తన చివరి ఘట్టంలో మహారాష్ట్రలోకి ప్రవేశించడానికి ముందు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జి రమేష్ విలేకరులతో మాట్లాడుతూ..సామాజిక, ఆర్థిక, కులగణన జరగాలని ఒక గ్యారంటీ ఇచ్చామన్నారు.'ఇది మన సమాజం ఎక్స్‌రే. ఇది వివిధ కులాల జనాభాను, మన దేశ సంపదలో వారి వాటాను సూచిస్తుంది. మన ప్రజాస్వామ్య సంస్థలలో వారి వాటాను కూడా ప్రతిబింబిస్తుంది' అని రమేష్ తెలిపారు. నందుర్బార్ జిల్లా నెహ్రూ, గాంధీ కుటుంబంతో అనుబంధానికి పేరొందినది. యాత్ర ముంబయిలో ముగుస్తుంది. రాహుల్ గాంధీ ఈ నెల 17న ముంబయిలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తారు.



## కుటుంబ సంక్షేమ కార్యక్రమాల మీద సమావేశం

--- ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 12- జిల్లా లో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల లో పనిచేయుచున్న సూపర్వైజర్ల సమీక్షా సమావేశము ప్రభుత్వ సర్వజన వైద్యశాల, మాతా శిశు సంరక్షణ బ్లాక్ నందు మంగళవారం నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ . వెంకటరమణ మాట్లాడుతూ జాతీయ మరియు ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ కార్యక్రమాల మీద సమీక్ష నిర్వహించామని తెలిపారు .ముఖ్యంగా మాతా శిశు సంరక్షణ మీద హెచ్ ఎం ఐ ఎస్ పోర్టల్, సీ ఎస్ ఎస్ ఎమ్ పోర్టల్ మరియు ఆర్ సీ హెచ్ పోర్టల్ లను ప్రాదమిక ఆరోగ్య కేంద్రాల వారీగా సమీక్ష నిర్వహించారు . సేవలందించే ప్రతి గర్భిణి స్త్రీ. బాలింత స్త్రీ మరియు చిన్న పిల్లలను పైన కనపరిచినటువంటి పోర్టల్ నందు ఖచ్చితముగా అప్లోడ్ చేయవలెనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరిగుతుందని హెచ్చరించారు . దీర్ఘకాలిక జబ్బులైనటువంటి హైపర్ టెన్షన్ బీపి,డయాబెటిక్ షుగర్ మరియు క్యాన్సర్ మొదలగు జబ్బులను వేను వెంటనే స్క్రీనింగ్ నిర్వహించి వెంటనే చికిత్స అందచేయవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు . తమ పరిదిలో కుష్టు వ్యాధి కల మచ్చలను గుర్తించి వెంటనే చికిత్స అందించవలేనని మరియు టీబి ముక్త్ భారత్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయవలెనని, తమ పరిధి లో కల ప్రాథమిక ప్రాదమికోన్నత మరియు జూనియర్ కళాశాల లో చదువు చున్నటువంటి విద్యార్థులను స్క్రీనింగ్ నిర్వహించవలేనని మరియు విద్యార్థులను ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించవలేనని ఆదేశాలు జారీచేశారు . జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించవలేనని క్యాంప్ నందు వచ్చే రోగుల పట్ల ఆప్యాయముగా పలకరించి సేవలు అందించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## నేడు 4వ విడత వైయస్ ఆర్ చేయూత



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 12- నంద్యాల నియోజకవర్గ స్థాయి వైయస్సార్ నాలుగో విడత చేయూత బుధవారం నంద్యాల టౌన్ హాల్ నందు నిర్వహిస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు . ఈ కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, మైనారిటీ సలహాదారులు, శాసనమండలి సభ్యులు, చైర్ పర్సన్ , వైస్ చైర్మన్లు, కౌన్సిల్ సభ్యులు, కో అప్షన్ సభ్యులు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరారు .

## మోడల్ స్కూల్ ఆరవ తరగతి ప్రవేశం కొరకు ఆహ్వానం...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- మార్చి12 ఏపీ మోడల్ స్కూల్ ఆరవ తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జాస్మిన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈనెల 31 లోపు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు దరఖాస్తు అనంతరం ఆన్లైన్ దరఖాస్తు ఫారం జిరాక్స్ కాపీ ఆధార్ కార్డు, బోనఫైడ్ సర్టిఫికెట్, స్కూల్లో అందచేయాలని ఆమె తెలిపారు ఏప్రిల్ 21 తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు ఆసక్తి గల విద్యార్థు ఆన్లైన్ లోదరఖాస్తు చేసుకోవాలని సలహాలు సూచనల కొరకు మోడల్ స్కూల్లో సంప్రదించవచ్చు అన్నారు



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190